క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ


హోమం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కాశినాయన : మండలంలోని ఇటుగుల్లపాడు గ్రామంలో శ్రీపార్వతీపరమేశ్వరుల శివాలయ పునఃప్రతిష్ట, నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాన్ని శనివారం వేదపండితులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఉదయాన్నే మహిళలు డప్పువాయిద్యాలతో గ్రామ సమీపంలోని పుట్ట దగ్గరికి వెళ్ళి పుట్టకు పూజలు చేశారు. పురోహితులు హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

వైభవంగా కలశ ప్రతిష్ట

కాశినాయన : మండలంలోని గొంటువారిపల్లె గ్రామంలో శనివారం పోలేరమ్మ ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ పోలేరమ్మకు కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బండలాగుడు పోటీలు వర్షం కారణంగా వాయిదా వేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

పుస్తక పఠనంతో మేధాశక్తి


పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

అట్లూరు : విద్యార్థులకు పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందని గ్రంథాలయాధికారి ఎం.సుధాకర్ తెలిపారు. మండలంలోని అట్లూరు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నారు. శనివారం ఈ తరగతులకు 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించడంతో పాటు తెలుగు నీటి కథలు చెప్పించారు. అనంతరం విద్యార్థులతో డాన్స్‌లు, ఆటలు ఆడించారు.

విద్యార్థికి గోల్డ్ మెడల్



గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకుంటున్న విద్యార్థి అక్రమ్

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి సయ్యద్ అమహ్మద్ అక్రమ్ బంగారు పతకం సాధించాడు. అనంతపురం జేఎన్‌టీయూలో శనివారం జరిగిన స్నాతకోత్సవ వేడుకలో ఇంజినీరింగ్ మెకానిక్ విభాగంలో 86.50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సయ్యద్ మహ్మద్ అక్రమ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నాడు. కాగా ఈ విద్యార్థి 2020–2024లో ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా సయ్యద్ మహ్మద్ అక్రమ్‌ను కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి అభినందించారు.

ఒంటరి దివ్యాంగులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

ప్రొద్దుటూరు : వివాహంతో సంబంధం లేకుండా ఒంటరి దివ్యాంగులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు షేక్ షాకీర్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వయసుతో సంబంధం లేకుండా ఒంటరి దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దివ్యాంగులకు ఈ రకమైన అవకాశాన్ని కంప్యూటర్‌లో కల్పించాలని కోరారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు ఉపయోగకరం


వేసవి విజ్ఞాన శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వీర కిషోర్

చాపాడు : వేసవిలో విద్యార్థులకు విజ్ఞాన శిబిరాలు నిర్వహించడం ఉపయోగకరమని ఎంపీడీఓ వీర కిషోర్ పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద గత నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని శనివారం ఎంపీడీఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకునే విద్యార్థులకు వేసవి సెలవులలో గ్రంథాలయం ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహించడం విద్యార్థులకు ఉపయోగమన్నారు. ఇంటి వద్ద తిరుగుతూ ఇబ్బందులకు గురి కాకుండా ప్రతి రోజూ తరగతులకు వెళ్లడం వలన విజ్ఞానంతో పాటు చదువుపై మరింత పట్టు వస్తుందన్నారు. వైద్యాధికారి డా.శ్రీవాణి, గ్రంథాలయ అధికారి జీ.శివశంకర్‌రెడ్డి, ఎంఈఓ–2 వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

చంద్రన్నా.. రుణం ఏదన్నా..!

- బీసీ రుణాల కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు
- 3 నెలలైనా లబ్ధిదారులకు అందని రుణాలు


బీసీ రుణాల ఇంటర్వ్యూలకు క్యూలో నిల్చున్న మహిళలు (ఫైల్)

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మున్సిపాలిటి సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 19న బీసీ రుణాల కోసం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎప్పుడో యూనిట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ యూనిట్ల జాడే లేదు. ఎప్పుడు యూనిట్లను ప్రభుత్వం మొదులుపెడుతుందోనని నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. చంద్రన్న స్వయం ఉపాధి పథకం ద్వారా 2024–25 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం బీసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించారు. మున్సిపాలిటికి సంబంధించి 124 యూనిట్లు మంజూరు కాగా 3,800 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఫిబ్రవరి 19న జరిగిన ఇంటర్వ్యూల సందర్భంగా రద్దీని తట్టుకోలేక అధికారులు పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు.

ఎప్పుడు మంజూరు చేస్తారో..?

ఈ ఏడాది జనవరి 28న ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ జీఓ జారీ చేసింది. ఈ ప్రకారం నియోజకవర్గాల వారీగా మార్చి 10 నుంచి 20వ తేది వరకూ మంజూరైన యూనిట్లను ప్రారంభించాలని జీఓలో పేర్కొన్నారు. ఇంతవరకూ కనీసం యూనిట్లు ఏర్పాటు చేయలేని దుస్థితి నెలకొంది. చాలామంది నిరుద్యోగులు పైరవీలు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కొంతమంది పలుకుబడిని ఉపయోగించి డబ్బు కూడా ఖర్చు చేసినట్లు సమాచారం. సంబంధిత అధికారులను ఈ విషయంపై వివరణ కోరగా.. తమ కార్యాలయం నుంచి మంజూరైన యూనిట్ల వివరాలను బ్యాంకర్లకు పంపామని బ్యాంకర్లు యూనిట్లను ఏర్పాటు చేయాల్సి ఉందని చెబుతున్నారు. ఎప్పుడు మంజూరు చేస్తారోనని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

రక్తపోటు నివారణతో ఆరోగ్యం


మాట్లాడుతున్న వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగభూషణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు రూరల్ : రక్తపోటును నియంత్రణలో ఉంచుకుంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ, సీహెచ్ఓ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు వరప్రసాద్, చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరులో ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రి వద్ద నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నర్సింగ్, ఫార్మసీ, ఫిజియోథెరపి కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ అధిక రక్తపోటు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. మంచి ఆహారపు అలవాట్ల వల్ల, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామాంజనేయులు, విజయకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లతో..

ప్రొద్దుటూరు క్రైం : ఆహారపు అలవాట్లతోపాటు రోజు తగు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుందని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. టీబీరోడ్డు యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్లు పైబడిన వారు క్రమం తప్పకుండా బీపీ పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబంలోనూ సమస్యలు వస్తూ పోతుంటాయని, అయితే వాటినే ఆలోచిస్తూ రక్తపోటును పెంచుకోవద్దని చెప్పారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు


అన్నవరంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా

చాపాడు : మైదుకూరు నియోజకవర్గంలోని స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం చాపాడు మండలంలోని అన్నవరం, బద్రిపల్లె, దువ్వూరు మండలంలోని బుక్కాయపల్లె గ్రామాలలో స్మశాన వాటికల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొదటగా పైలట్ ప్రాజెక్టు క్రింద నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఐదు చొప్పున 25 స్మశానాలను అభివృద్ధి చేస్తామన్నారు. అందుకు ఒక్కో దానికి రూ.20లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీఓ వీరకిషోర్, టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు వెంకటసుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మిల్లు శ్రీను, లోకేశ్వర్‌రెడ్డి, మేకల బాబు, లక్ష్మీనారాయణ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు నాణ్యతగా చేపట్టాలి


ఉపాధి కూలీలకు సూచనలు ఇస్తున్న ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి

ప్రొద్దుటూరు రూరల్ : రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులను నాణ్యతగా చేయాలని ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీ కానపల్లె గ్రామంలో ఉపాధి కూలీలు చేస్తున్న కాలువ పూడికతీత పనులను ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎండ తీవ్రతతో ఇబ్బంది పడకుండా.. ఉదయాన్నే పనులను ప్రారంభించాలన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేసి ఎక్కువ వేతనం వచ్చేందుకు శ్రమించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షించి తగు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మహేశ్వరరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భారతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి దేవర


వేషధారణలో కళాకారులు


గ్రామంలో దున్నపోతును ఊరేగిస్తున్న గ్రామస్తులు

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో 35 ఏళ్ల తర్వాత పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవాన్ని గ్రామ పెద్దలు శనివారం వైభవంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేకంగా మట్టితో తయారు చేసిన పెద్దమ్మతల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 35 ఏళ్ల క్రితం గ్రామంలో అత్యంత వైభవంగా పెద్దమ్మతల్లి దేవర మహోత్సవాన్ని నిర్వహించి తర్వాత కొన్ని కారణాల వల్ల నిర్వహించలేదు. ప్రస్తుతం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో దేవర మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఊరంతా పందిళ్లతో బంధు, మిత్రులతో నిండిపోయింది. రాత్రి పెద్దమ్మతల్లి కథలు వినిపించారు. పెద్దమ్మతల్లికి ఆహుతునిచ్చే దున్నపోతును గ్రామ వీధుల్లో ఊరేగించారు. అమ్మవారి వేషధారణలో కళాకారులు ఆకట్టుకున్నారు. ఆదివారం ఉదయం పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించనున్నారు.

మాజీ ఎమ్మెల్యే కుమారుడి నిశ్చితార్థ వేడుక


నూతన వధూవరులతో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

ప్రొద్దుటూరు : ఉమ్మడి అనంతపురం జిల్లా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు నిశ్చితార్థ వేడుకలను స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాదరెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి, డాక్టర్ మూలె సుధార్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డిపెద్దారెడ్డి, తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆగని 'కూటమి' కక్ష సాధింపులు


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల : కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని పక్కన పెట్టి కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి ఆయన పార్టీ నాయకులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులపై కక్ష సాధింపులు చర్యలు ఆగడ లేదని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ప్రభుత్వ మాజీ అధికారి కృష్ణమోహన్ అరెస్ట్‌ను ఆయన ఖండించారు. లిక్కర్ కేసు విషయంలో బెదిరింపులకు పాల్పడి, తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని అరెస్టులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాస్వామ్య పద్ధతిలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లె నరసింహులు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు రాజీవ్‌బాషా, సీనియర్ నాయకులు రవిచంద్రారెడ్డి, రామిరెడ్డి, నారాయణ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

ప్రొద్దుటూరు : స్థానిక పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరంలో మ్యాజిక్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ వైస్ ప్రెసిడెంట్ రషీద్ ఖాన్ మాట్లాడుతూ జ్ఞానం, విజ్ఞానం, వినోదం, సృజనాత్మకత మనిషిని ఎంతో గొప్ప స్థాయికి తీసుకెళుతాయని తెలిపారు. గుడ్డిగా దేనిని నమ్మకూడదని, శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి ముందుకెళ్లాలన్నారు. మెజీషియన్ హరేరామ్ మ్యాజిక్ షో ద్వారా మూఢనమ్మకాలపై అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం రషీద్ ఖాన్, హరేరామ్‌లను గ్రంథాలయాధికారిణి తిరుపతమ్మ సత్కరించారు.


మ్యాజిక్‌ను ప్రదర్శిస్తున్న మెజీషియన్ హరేరామ్

వారాహి అమ్మవారికి కుంకుమార్చన


వారాహిదేవికి ప్రత్యేక పూజలు చేస్తున్న రమ్యానందభారతి స్వామినీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శనివారం శ్రీశక్తి పీఠం పీఠాధీశ్వరి మాతా రమ్యానందభారతి స్వామినీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వారాహి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. విశేషంగా మృత్తికా పూజ, దర్బార్ సేవలను నిర్వహించారు. సాయంత్రం వారాహి దేవి మహత్యంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యసిద్ధి కోసం మంత్రోపదేశం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు బుశెట్టి రాంమోహన్‌రావు, కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే, కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప సెవెన్‌రోడ్స్ : అధికారులు వినూత్నమైన ఆలోచనలతో, సృజనాత్మక రీతిలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎస్ వరదరాజులరెడ్డి సంయుక్తంగా అధికారులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో ప్రొద్దుటూరు డ్రైనేజీ వ్యవస్థ, కమర్షియల్ మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో ప్రణాళిక బద్ధంగా ప్లాన్ తయారు చేసి అంచలంచెలుగా పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులు చేపట్టాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఇంకా మెరుగు పరచాల్సి ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏ మేరకు నిధులు అవసరమవుతాయో అంచనాలు తయారు చేసి నిర్దేశించిన ఆదేశాలు, సూచనలను పాటించాలన్నారు. ప్రస్తుతం తయారు చేసిన నమూనాల్లో కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. ప్రొద్దుటూరును జోన్ల వారీగా విభజించి ఒక్కొక్కటిగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పనిలోనూ నియమ నిబంధనలను పాటించాలన్నారు. అలాగే ప్రొద్దుటూరులో కమర్షియల్ మార్కెట్ యార్డ్‌ను అధునాతనంగా నిర్మించాలని, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, ఇతర వ్యాపారాల షాపులతోపాటు బంగారు నగల షాపులు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అధికారులు అందరూ సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్ని గృహాలు ఉన్నాయని, ఎంత జనాభా ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రాంతంలో జనాభా అతివేగంగా పెరుగుతోందని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్, జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టీడీపీ నాయకుడు శివారెడ్డి, తహసీల్దార్ గంగయ్య, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి


రైతులకు రుణపత్రం అందజేస్తున్న బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ సుశాంతకుమార్

కాశినాయన : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ సుశాంత కుమార్ పేర్కొన్నారు. శనివారం ఇటుగుల్లపాడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆవరణలో రైతులు, ఖాతాదారులతో సమాశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మీ అందరి సహకారం వల్లనే బ్యాంకు లావాదేవీలు అధికంగా జరుగుతున్నాయన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయానికి సంబంధించి బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసి ఇక్కడే డిపాజిట్ చేయాలని సూచించారు. డ్వాక్రా మహిళలకు, రైతులకు అందజేస్తున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. అనంతరం రైతులకు రుణాలు మంజూరు చేశారు. సమావేశంలో ఇటుగుల్లపాడు బ్యాంకు మేనేజర్ హర్షవర్ధన్, ఫీల్డ్ ఆఫీసర్ సయ్యద్‌ముక్తాక్, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధే ఎస్టీయూ ధ్యేయం


విద్యార్థుల అభినందన సమావేశంలో ఎస్టీయూ నాయకులు

పోరుమామిళ్ల : ఉపాధ్యాయ, విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా ఎస్టీయూ పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. రమణారెడ్డి, రాష్ట్రకన్వీనర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం ఎస్టీయూ భవన్‌లో రీజనల్ కన్వీనర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన విద్యార్థుల అభినందన సమావేశం జరిగింది. రీజియన్ పరిధిలోని పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల్లో పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులను సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎస్టీయూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటాలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ రాష్ట్ర, జిల్లా నాయకులు చంద్రహాసరెడ్డి, బాలరాజు, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, వెంకట రమణయ్య, సౌజన్య, శ్రీలత, రమణ, బ్రహ్మారెడ్డి, రవీంద్రబాబు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలి


ప్రొద్దుటూరు : ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు


మైదుకూరు : స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్


బద్వేలు అర్బన్ : స్వచ్ఛతే లక్ష్యమని ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీఓ చంద్రమోహన్, అధికారులు

ప్రొద్దుటూరు : వేసవిలో ఎండల నుంచి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హీట్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ గాంధీ పార్కులో మాస్ క్లీనింగ్, మొక్కలు నాటారు. పక్షులకు నీరు ఏర్పాటు చేశారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

- మండలంలోని గోపవరం వద్ద ఉన్న పశువైద్య కళాశాలలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలోని ముళ్ల కంపలు, చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఇందిర, డాక్టర్ జీవన భరత్, రాజేష్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు రూరల్ : కొత్తపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హీట్ కార్యక్రమం నిర్వహించారు. మైదుకూరు రోడ్డు, ఖాదర్‌బాద్ గ్రామాల్లో ఈఓపీఆర్డీ రామాంజనేయరెడ్డి పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్తపల్లె సచివాలయం–2 ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కార్యదర్శి రామమోహన్‌రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మైదుకూరు : మైదుకూరులో శనివారం మున్సిపల్ అధికారులు స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి రాయల కూడలి వరకు స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపాలిటీ సిబ్బందితో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. రాయల కూడలిలో స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల డివైడర్లపై మొక్కలను నాటారు. పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.

చాపాడు : చాపాడులో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి వీర కిషోర్, అధికారులు విద్యార్థులతో కలసి ప్రభుత్వ గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీవాణి, ఎంఈఓ–2 వంశీకృష్ణ, ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి రాఘవయ్య, ఉపాధి ఏపీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఏపీఎం శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచాలి

బద్వేలు అర్బన్ : వేసవి ఉష్ణోగ్రతలు తట్టుకునేందుకు ప్రతి ఇంటి ముందు మొక్కలు పెంచాలని బద్వేలు ఆర్డీఓ ఎ.చంద్రమోహన్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేడి ప్రభావాన్ని తగ్గించడంపై శనివారం వివిధ శాఖల అధికారులు, మున్సిపల్, ఆర్టీసీ సిబ్బందితో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, అర్బన్ సీఐ ఎం.రాజగోపాల్, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, ఆర్టీసీ డీఎం నిరంజన్, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బి.కోడూరు : మండలంలోని రామసముద్రం పంచాయతీలోని ఆనంవారిపల్లె గ్రామంలో ఎంపీడీఓ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆనంవారిపల్లె గ్రామానికి చెందిన గ్రామస్తులు, ఉపాధి కూలీలు ఆనంవారిపల్లె చెరువులో ఉపాధి పనులు చేస్తుండగా అక్కడికి వైద్యాధికారి డాక్టర్ వినీత్‌కుమార్‌రాజుతో కలిసి వెళ్లి ఉపాధి కూలీలకు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించి ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జాన్‌విలియం, పంచాయతీ సెక్రటరీ సురేంద్ర, ఏఎన్ఎం రేష్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం రంగసముద్రం పంచాయతీలో ఎంపీడీఓ రమణారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ కె. రమణ, తహశీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. పంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.

పోరుమామిళ్ల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం వేసవి నుంచి రక్షణ పొందేందుకు విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్యామ్యూల్ డేవిడ్‌రాజ్ అధ్యక్షతన అధ్యాపకులు బీట్ ద హీట్ అంటూ ఎండ నుండి రక్షణ పొందే అంశాలు వివరించారు. అధ్యాపకులు సులోచన, వెంకటరావు, శ్రీధర్‌మూర్తి, ఈశ్వరయ్య, శివారెడ్డి, శోభన్‌బాబు, కల్యాణ్‌కుమార్, హరిబాబు, నరసింహారెడ్డి, గురమ్మ, సబిత పాల్గొన్నారు. టేకూరుపేట పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బి.మఠంలో అధికారులు, వివిధ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, వైద్యసిబ్బంది, నాయకులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, నరసింహగౌడు, పూజా శివయ్యయాదవ్, చిలమల నారాయణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.